


మరోసారి తూరుపు తెల్లవారుతోంది.

ప్రపంచం వాకిలి తెరచి వెలుగు తొంగి చూస్తోందప్పుడే.

గడచిపోయిన ఆ రాత్రికి ఎన్ని అనుభవాలో....

ఆ అనుభవాల్లో .... ఓ మధురానుభూతి నందించే ఆదృశ్యం.

కిటికీ చువ్వలమీద కాకి అరుపుకి కిలల వాకిళ్ళు మూసేసి కళ్ళు వాస్తవంలోకి వస్తే ఆమె.

నగ్నమైన మంచుకొండల్లాంచి ఆమె గుండెలమీద వెచ్చటి వూపిరి తీస్తూ అప్పుడే యవ్వనం తప్పటడుగులతో ఉద్రేకం ఉచ్ఛ్వాస అయితే-పరిష్కారం ఓ వేడి నిట్టూర్పులాంటి పద్దెనిమిదేళ్ళ వయసు-వంశీ.

ఆమె మధుర.ముప్పయ్యేళ్ళ ప్రౌఢ. ఆరాత్రి వంశీకి తొలివలపు తియ్యదనాన్ని పంచిన ప్రేయసి.

అంతటి చనువుంది ఆ ఇద్దరి మధ్యా.

ఎక్కడో.. ఏ దంపతుల చీకటి కోరికకో గుర్తుగా ఏ పురుటిమంచం మీదో 'కేర్' మని, తప్పటడుగుల పర్వందాటి,పసుపు గింజల్లో అక్షరాలు దిద్ది-ఎదిగిపోయి ఇప్పుడు ఆకలికి అమ్మా, అవసరానికి నాన్న, సరదాకి ఓ కెమెరా ఇది వంశీ జీవితం.

వెన్నెల ఎల్లదనం — మల్లెపూల మత్తు సంపెంగల సోయగం, గడ్డకట్టుకొన్న మీగడ పెరుగులాంటి వయసు. ఇదంతా కమ్ముకొన్న ఓ దట్టమైన కారు మబ్బులాంటిదయితే.

ఓ ఉరుము, మరో మెరుపు.. జీవితంలో ఓ తిగ్బ్రిమ.

అమ్మ ఆయువు తీరిపోయింది. తమ్ముడు కాలరెత్తి రైలెక్కేశాడు. ఇక మిగిలింది నాన్న. ఆ నాన్నకి మిగిలింది ఊపిరి. ఆ ఊపిరికి ఆధారం తను. తనబతుకుని సంఘంలో విలువ కట్టుకుంటే చివరికు చెల్లింది మోడల్ గర్ల్‌గా. ఇదీ మధుర జీవితం.

బహుశా ధృవాలకి కూడా ఈ రెండు జీవితాలకున్న వైవిధ్యం వుండదేమో.

కానీ ఆ రాత్రి ఒకేమంచం మీద, ఒకరిలో ఒకరుగా, ఆత్మపరమాత్మతో లీనమయినట్లు.

* * *

"ఎస్. సైడ్ లైట్ ఆన్. మూడు వేళ్ళు పైకి పెట్టు. రెండు కిందకి జారవిడిచేయ్. చూపు ఎంగ్యులర్‌గా వుండాలి. రైట్ హాండ్‌కి, లెఫ్ట్‌లెగ్ పారలెల్‌గా వుండాలి... ఓ మధూ ప్లీస్ కంట్రోల్"

'క్లిక్' మంది కెమెరా.

అలా ప్రతిసారీ క్లిక్ మంటూనే వుంది వంశీ కెమెరా.

ఆ గదంతా లైట్లతో వెచ్చగా వుంది. విరబోసుకున్న జుట్టు, పొడవైన అంబ్రెల్లా ఫ్రాక్‌లో మధుర. చేతిలో ఓ రుమాలు. ప్రతి కదలికకీ అందాన్నిచ్చే అందమైన రూపం ఆమెది. అరగంటనుండీ ఆమె అందాన్ని తన కెమెరాలో బంధిస్తున్నాడు వంశీ.

క్లిక్.... క్లిక్... క్లిక్... క్లిక్.

కానీ ఆ క్షణం వంశీ చూపులో స్తబ్దత. కనురెప్పల్లో కదలిక లేదు. నిశ్శబ్దం. ఆకాశంలో రెండు మబ్బులు ఢీకొన్న ఓ ఉరుములాంటి సంచలనం వంశీ గుండెల్లో. ఆ క్షణం అతని కళ్ళముందున్నదే అతని ప్రపంచం. తిక్షణమే వంశీ మనసులో మధుర గురించిన ఓ వింత ఆలోచనకి అంకురార్పణ జరిగింది.

"ఏమయింది వంశీ" మూగగా పడివున్న అడివిలో కోయిల పిలుపులాంటి పిలుపు.

"యు ఆర్ సింప్లీ మార్వెలస్" అతని ఎదొచప్పుడులా వినిపించాయామాటలు.

విపరీతంగా విరగబడి నవ్వుతోంది మధుర

"థాంక్యూ....థాంక్యూ.... హహహ ... థాం....క్యూ"

* * *

నాలుగు పాదాలు పచ్చని పచ్చికమీద శృతి తప్పనిరాగానికి చక్కని లయలా సాగిపోతున్నాయి.

"అంత బావుంటానా నేను"

"దేవకన్యలు, అప్సరసలు అంటుంటారు చూడు. నీలాగే వుంటారేమో"

**గడచిన ప్రతి క్షణాన్ని చవిచూసిన ప్రతి అనుభవాన్ని నేనెంతో గౌరవిస్తాను. నేనేవిటో నాకు చెప్పి బ్రతకడం నేర్పిన చనిపోని క్షణాలు, అనుభవాలు అవి అలాగే నా వయసుని నా బాధ్యతతో పోల్చుకుంటూ వెళ్ళాను. ఈమనుషులంతా నాతో ఎంతగా ఆడుకోవాలో ఆడుకున్నారు**



"ఈ మధ్య నా గురించే ఎక్కువగా ఆలో చిస్తున్నట్లున్నావ్"

"నాకు తెలియకుండానే జరుగుతోందది"

"నన్ను చేరుకోవాలనా ?"

"కావచ్చు"

"నేనెవరో తెలుసా ;"

".... .... ...."

"ఎ బిచ్"

"షటప్"

"వీళ్ళంతా నన్నలాగే పిలుచుకుంటారు"

"నాకనవసరం"

"అవసరం తీరిపోతే నువ్వూ అందర్లా ఆలోచించవని నమ్మకమేవిటి "

"నువ్వు కావాలి నాకు.... ఇప్పటికీ.... ఎప్పటికీ"

"ప్రేమిస్తున్నావా నన్ను"

"నువ్వేమనుకున్నాసరే"

"పిచ్చివాడివి"

"నిజంగానే....నీ పిచ్చివాడిని"

ఇద్దరి నీడలూ సమాంతరంగా పొడుగ్గా సాగిపోయాయి.

*     *     *

".... ....."

"ఏడుపొస్తే.... ఎవర్నయినా కౌగిలించుకొని భోరుమని ఏడవాలనిపిస్తే ఈ గదిలో తలుపులు మూసేసి కిటికీలోంచి గట్టిగా అరుస్తాను.... వెర్రిదాన్ననిపిస్తున్నానా ?"

"ఊహూ । చెప్పు"

"మా అమ్మ చచ్చిపోయినప్పుడు నే నేడవ

లేదు తెల్సా. అసలు నాకు పసివాణ్నిపించలేదు. అప్పటికి నాకు తలకూడా సరిగ్గా దువ్వుకోడం చాతకాదు. అద్దంలో శవాన్ని చూస్తూ తలెలా దువ్వుకోవాలా ? అని ఆలోచించేవాణ్ని"

"ఇప్పుడయినా వచ్చా తల దువ్వుకోడం"

"ఆహా! తలరాయిలే మార్చేయగలను" చిన్న నవ్వు.

మధుర నవ్వు.పేరం చేయగానే ఆయువు తీరి పోతుందనుకుని నిర్లిప్తంగా నవ్వే 'అల' లాంటి నవ్వు.

"నిద్రలేపేటప్పుడు. అన్నం పెట్టేటప్పుడు తప్పితే నాతో తిరుగుతున్నాడన్న సంగతే మర్చిపోయేదాన్ని. ఇంట్లో వాడి వునికి అలా వుండేది. అప్పుడు ఇప్పుడు నాన్న చాతకాని వాడే. అమ్మ చన్నిప్పుడు అద్దంముందు అస్త మాను కూచుని మురిసిపోయే ఈ అందమైన శరీరానికి ఆకలికూడా వుంటుందని అప్పు డప్పుడే అర్థమవడం మొదలయింది. నువ్వె ప్పుడూ ఆకల్ని భోంచేసివుండవు. ఆకలి విలువ నీకు తెలీకపోవచ్చు. అది ఆక్రమించు కుందంటే అన్ని వికారాల్ని మన మనోపరి ధుల అంచుల అవతలికి విసిరేసి తోసేసి మన ప్రతి అణువులోనూ అదే రాజ్యం చేస్తుంటుంది. ఆత్మీయత, అనురాగం, ప్రేమ, కామం, స్నేహం, ఆత్మాభిమానం ఇంకా... ఇంకా ఇలాంటివి ఎన్నున్నా అవన్నీ పారిపోతాయి. అర్థమవుతోందా బోధ కొడుతోందా ?"

"నిన్నర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నాను" ప్రతి అక్షరంలో అమాయకత్వం ధ్వనించే వంశీ సమాధానం.

"గడిచిన ప్రతిక్షణాన్ని, చవిచూసిన ప్రతి అనుభవాన్ని నేనెంతో గౌరవిస్తాను. నేనేమిటో నాకు చెప్పి బతకడంనేర్పిన చనిపోని క్షణాలు, అనుభవాలు అవి. అలాగే నా వయసును నా బాధ్యతతో పోల్చుకుంటూ వెళ్ళాను. ఈ మనుషులంతా నాతో ఎంతగా ఆడుకోవాలో అంతగానూ ఆడుకున్నారు. తెగించాను కాబట్టి ఇదిగో ఇలా వూగిసలాడుతున్నాను"

"..........."

"బావుందా కథ"

"..........."

"ఈ జీవితం ఎక్సిడెంట్‌లో నేను మర్చి పోయింది.... హాయిగా నవ్వడం, మన స్ఫూర్తిగా పలకరించడం, మూడు ముళ్ళ కోసం, ముచ్చటపడ్డం. ఇవన్నీ కాల్చిన కర్ర ముక్కను పాతిపెట్టి నీళ్ళుపోసి చిగురిస్తుందని ఎదురుచూడ్డం లాంటివనుకుంటాన్నేను" శతా బ్దాలుగా ఆకాశంపైపు మూగగాచూస్తూ పడి వున్న శిఖరాలు, లోయలు. అప్పుడే మాటలు నేర్చినట్టున్నాయి ఆపదాలు.

గుండె మండితే కదిలే పెదాల మధ్య మాటల ఆవిరి. కలిగే అనుభూతిలో కరిగే కన్నీరు.

అంతవరకూ నిశ్చలంగా, మధుర కళ్ళల్లో కనిపిస్తున్న వంశీ ప్రతిబింబంలో చలనం.

"ఎన్నాళ్ళకు మళ్ళీ నాకు కన్నీళ్ళొస్తున్నాయి వంశీ"

మధుర బుగ్గలమీంచి జారుతున్న కన్నీటి బొట్లను గబుక్కున ముద్దుపెట్టుకున్నాడు వంశీ.

"నీ కన్నీటిని కింద పడనివ్వను. ఈ ప్రపంచం పునీతమయిపోతుందేమోననే భయం"



## తక్కువ

"పెళ్ళికి ముందు ఎన్ని వాగ్దానాలు చేశారు? ఎన్ని ఆశలు చూపించారు?" నిష్ఠూరంగా అంది నిర్మల.

"ప్రేయసి పోస్టుకన్నా పెళ్ళాం పోస్టు తక్కువది కదా!" అన్నాడు విజయ్.

– ఎమ్ సీత (శ్రీశైలంప్రాజెక్టు)

ఎంత స్పందన.... వయసు ఇముడ్చుకో లేక, మనసు అర్థం చేసుకోలేక, ఆవేశంతో ఆమాయకత్వంలో ఏదో చెయ్యాలనే తపన జీవితాన్ని స్పందిస్తే....

అగాధాల్లాంటి అనుభవాలతో, నిశీధిలో, నిశ్శబ్దంగా వూగిసలాడే ఆ జీవితం మరో జీవితాన్ని స్పందిస్తోంది.


స్పందనకు ప్రతి స్పందన. ఊహకు కూడా అందని అంతరంగాల అట్టడుగుల్లో 'ప్రేమ' అనే రెండక్షరాల పదానికి పునాది.

* * *

"ఇంత అర్ధరాత్రి వరకూ ముసలాళ్ళిద్దరం దిక్కు దిక్కు మంటూ వాడి కోసం ఎదురు చూస్తుంటామనే ఇంగితం వుందాండి వాడికి? ఎన్నిరోజులయిందండీవాడుఇంటికిసరిగ్గావచ్చి.. నా కెందుకో భయంగా వుంది. మన చేయిదాటి పోతున్నాడేమోననే..." అంత కోపంలో కూడా అర్ధాంగి మాటల్లో కన్న కొడుకుమీద కనిపించే ఆ ఆప్యాయతకు చిన్నగా నవ్వు కున్నాడు మాధవరావు.

"పిచ్చిదానా! నువ్వింకా గోరుముద్దలు తినిపించే వంశీఅనుకున్నావా వాడు. స్వంతంగా ఆలోచించగలననే స్వతంత్రం వాడి కొచ్చేసిం దనుకుంటున్నాడు. వాడి కోసమే మనం కాబట్టి.... వాడి పద్ధతికి మనని మనం మార్చు కోవాలి. కాదు కూడదంటే నిన్నూ, నన్నూ వాడు గుర్తుపట్టలేకపోవచ్చు".

తండ్రిగా బేలగా విలపించే ఓ తల్లి భర్తగా అతని గొంతులో వినిపించే ఆ గాంభీర్యత వెనుక ఎంతటి సంఘర్షణ వుందో అర్థమవు తుంది.



ఈ మధ్య వంశీకి ఎదురయ్యే అనుభవాలే ఇవి. మితిమీరిన అమ్మ ఆత్మీయత ఛాదస్తంలా అనిపిస్తోంది అతనికి.

"అవున్రా. అది నీకు ఛాదస్తంలానే అనిపించవచ్చు. అయినా కన్నతల్లి కడుపు తీపి మగవాళ్ళం నీకూ నాకూ అర్థమయితే, దానికంత గౌరవమెక్కడుంటుంది? నా సంగతి విడిచిపెట్టు నువ్వు క్షణం బాధపడితే పది రోజులు పస్తుండే ఆ వెర్రిదాని కంట కన్నీరు కార్పించటం కన్న కొడుగ్గా నీకెంత అవమానంరా?"

"అయినా నేనిప్పుడేమయిపోతున్నాననీ ఈ రభస"

"నువ్వేమయిపోతున్నావో నీలో ఈ మార్పెందుకొచ్చిందో నాకు తెలుసు. కొన్ని కొన్ని విషయాలు తండ్రీ కొడుకులు మాట్లాడుకుంటే అసహ్యంగా వుంటాయిరా. నీ గురించి నే విన్నదెలా వున్నా, చూసిందెలావున్నా నే చెప్పేదొకటే ఈ ప్రపంచంలో నువ్వు కావాలనుకునే వాళ్ళయినా, నిన్ను కావాలనుకునే వాళ్ళయినా 'వంశీ వుంటే చాలు' అని అనుకోరు. వంశీకి ఏవుందీ అని ఆలోచిస్తారు. ఈ సమాజంలో నువ్వెంత ఖరీదుగా చెల్లుబాటు కాగలిగితే అంత గౌరవమిస్తుందీలోకం నీకు. అర్థం చేసుకో. కాకపోతే తల్లితండ్రులుగా అది మా ఖర్మ అని వూరుకుంటాం"

రాత్రి పదయింది

* * *

"ఆ ఇంట్లో నేనుండలేను మధూ"

"ఈ ఇంట్లోకి రావడానికి నే నొప్పుకోను"

"మధురా!"

"అవును! ఇలాంటి పిచ్చిపిచ్చి వేషాలెయ్యొద్దని లక్షసార్లు చెప్పాను నీకు. అయినా ఈ వయసులో నీకీ విపరీతమైన ఆలోచనలేవిటి? ఏ జీవితానికే ఓ స్థిరత్వం, నమ్మకం లేకుండా, నా జీవితాన్ని పంచుకుంటానంటావేమిటి?"

"మధుర మాటలు వంశీని మరింత ఒంటరివాణ్ని చేసేస్తున్నాయి. నిజమే తన కెవరూలేరు. తనకితనే. తననెవరూ అర్థంచేసుకోరు. అంతటి అనాధగా తననితాను వూహించుకున్న వంశీ ఏడుపు ఆగలేదు. వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు.

నిశ్శబ్దం... చీకటి .... ఆలోచన .... సంఘర్షణ...పరిష్కారం.

కన్నీటితో తడిసిన బుగ్గపై మెత్తని చల్లని స్పర్శ.

స్పర్శ. ఎంతటి ఓదార్పునిస్తుంది. జీవితాంతం నీకు నేనుంటాననే ఆత్మీయత, అనురాగం కలబోసిన అభయం. ఈ మనుషులంతా ఏకమై తన గుండెలమీంచి పరిగెత్తినా తేలిగ్గా వూపిరి పీల్చగలిగే గుండెధైర్యం-ఆ స్పర్శలో వుంది.


"ఇంటి కెళతావా?"

"ఈ రాత్రికి ఇక్కడే వుండనియ్యి"

"పద. ఏదయినా తిందువుగాని"

ఆలోచన, ఆవేశం ఆ రాత్రి ఒకే మంచం మీద చేరాయి.

ప్రేమకు ప్రాణంపోసేది ఆకర్షణ. అభిప్రాయాలు అభిరుచులు అర్థంచేసుకుని ఒకర్ని మరొకరు యిష్టపడినా మనసు మారుమూలల్లో ఎక్కడో స్థిరపడిన కామప్రవృత్తి ప్రేమకు వూపిరిగా నిలుస్తుంది. ఈ విషయంలో ఒకర్నొకరు మోసంచేసుకోవాలనుకోలేము.. మధుర వంశీ.. ఆ రాత్రి. మనసుకు తెలియని వయసు






**వల**

"ఒరే నానీ! వల ఎలా చేస్తారో తెల్సా?" అడిగాడు గోపీ.

"తెలీదు. నీకు తెల్సా?"

"ఓ.... బోలెడు సున్నాలు కలిపి కుట్టేస్తారు" అన్నాడు గోపీ.

—బి.వి. సుధాకర్ (హైద్రాబాద్)

శరీరానికి తెలిసినా అది మనసు పట్టించుకోదు.

* * *

మెల్లగా కళ్ళు తెరచిన వంశీ ఎదురుగా తననే చూస్తున్న మధుర చూపులో చూపు కలపలేకపోయాడు.

ఆ చీకటి అనుభవం వారిద్దరి జీవితాల్లో మరో గమ్యానికి దారి చూపించింది.

అయితే కలిసి తిరిగినా, కన్నీరు కార్చినా, కబుర్లు చెప్పుకున్నా తామిద్దరికీ ఓ చిన్న ప్రపంచం సృష్టించుకుని, ఓ పిల్ల మేఘంమీద పొదరిల్లు కట్టుకుని కాపురం చేద్దామని కలలు కంటే వాస్తవం వెక్కిరిస్తుంది.

ఇప్పుడు వంశీ అన్వేషణ మధుర జీవితానికో అర్థం కల్పించాలనే.

ఈ అన్వేషణలో అతడు కాలాన్నే మర్చిపోయాడు. కానీ కాలం తనని తాను మర్చిపోదుగా. అది పరిగెడుతూనే వుంటుంది.

* * *

రోజులు కూడబలుక్కుని వారాలయ్యాయి. వారాలు చెట్టాపట్టాలేసుకుని నెలలయ్యాయి.

నవ్వుతూ, తుళ్ళుతూ తిరిగే మధురలో ఇప్పుడు కనిపించేది ఓ విధమైన అసంతృప్తి. తన తాహతుకు తగ్గట్టుగా తన జీవిత విలువను నిలబెట్టుకోడానికి ఇంతవరలో మధుర కదలికల్లో వుండే స్వేచ్ఛ యిప్పుడు ఏమయిపోయిందో,

అందంగా నవ్వి, కవ్విస్తే చాలు కరిగిపోయే మగవాళ్ళున్నంత కాలం తన కడుపుకి ఏ లోటూ వుండదనుకుంది. అది తన వృత్తి ధర్మంగా భావించింది. ఆ నవ్వుతోనే, ఆ

కవ్వింపుతోనే ఎన్నో మోడలింగ్ కంట్రాక్టులు సంపాదించింది. అప్పుడు అది రాత్రి పగలూ తేడా తెలియని జీవితం. అప్పుడు తనగురించి ఆత్మీయంగా ఆలోచించేవారెవరూ లేరనే అసంతృప్తితో ఆ జీవితంలోనే తృప్తిని వెతుక్కుంది. ఇప్పుడు ఆత్మీయులు దొరికారనే తృప్తి ఈ జీవితాన్ని అసంతృప్తిగా చేస్తోంది.

"నాగురించి నేనెప్పుడయినా ఆలోచించుకున్నానా?"

ఈ ఆలోచన రాగానే తను గడిపే జీవితం ఎంతటి ఆత్మవంచనో అర్థమయిపోయింది మధురకి.

ఇటు ఈ నవ్వింపులు.... కవ్వింపులు... సరదాలు.... అటు వంశీ.... అన్యాయంచేస్తోందా తను? ఆ అమాయక హృదయం నిండా తనే నిండిపోయింది. అతని ఆవేశానికి అర్థం తనే. అలాంటప్పుడు తను..నో....

తను చేస్తున్నదేవిటి? ఏవయిపోతుంది తను?

వంశీకి తను ఎంతగా లొంగిపోయిందో అప్పుడే...

అటు ఆకాశంలో అందమైన చందమామ రా రమ్మని పిలుస్తున్నా చేరలేక, ఇటు తనకో జీవితాన్నిచ్చిన కొమ్మను విడిచిపోలేక సందిగ్ధంలో రెపరెపలాడుతూ బేలగా తలవూపే చిగురుటాకులా సతమతయిపోతోంది మధుర. తనని తానే నిర్ణయించుకోలేక పోతోంది.

ఈ సంఘర్షణలో ఓ నిర్లిప్తత. ఆ నిర్లిప్తతతో ఒంటరితనం. అంత ఒంటరిదా తను. మరి గడిపిన ఆ క్షణాలు.... పంచుకున్న అనుభూతులు అంతా ట్రాష్.... ఛీఛీ ఏదీ శాశ్వతం కాదు. మరి...ఎవర్నీ కాదు. నన్ను నేనే ప్రేమించుకోవాలి. చేతకాని వాళ్ళందరూ సమాధాన పరుచుకునేదే అది. మరి ఆ మానసిక దాస్యంలో ఆనందం వుందా! ఏమో ఇంతగా ముదిరిపోయిన ఈ వయసుకి మనసుకి, అది అర్థం కాదేమో! మరి తనని తాను ఎందుకు సమర్పించుకుంది.

ఇలా... ఇలా.... ఆలోచనలు.

నిద్రలేని రాత్రుల్లో నీరసంగా రెపరెపలాడే కనురెప్పలు.... కళ్ళల్లో ఎర్రని జీరలు.

క్షణాలు ముందుకు దొర్లిపోతుంటే, ఆలోచనల పొరలు పురివిప్పితే పరిష్కారం దానికదే తోస్తుంది. అది మనిషి మంచికో.... మనసు వంచనకో...

* * *

ఆ రోజు కూడా తెల్లవారింది.

పాలవాడు పాలు పోశాడు. పేపరు వాడు పేపరు తెచ్చాడు. అన్నం వుడికింది....ఆకలి అవురావురు మంది

గడియారం పది గంటలు కొట్టింది.


కానీ...మధుర ఇంటి తలుపులు ఎప్పటిలా తెరుచుకుని లేవు. మూటలురాని తాళాన్ని అడగడానికి తనకీ మాటలు రాలేదు వంశీకి.

* * *

అర్థంకాక పిచ్చిగా తిరిగి అర్ధరాత్రి ఇంటి కొచ్చిన వంశీకి ఓ సమాధానంగా టేబుల్ మీదున్న వుత్తరం.

వంశీ...

హాయిగా జీవితాన్ని గడిపేస్తున్న నన్ను నీ తెలిసీ తెలియని పసి మనసుతో ప్రభావితం చేశావు. నన్ను ఎంతగానో డిస్టర్బ్ చేశావు. నాగతంతో నాకున్న బంధం, నీకంటే బలమైంది. అది నన్ను బయటకి రానివ్వడంలేదు.




ఏమిటి?

"నీతి, న్యాయం అంటే ఏమిటి?" అడిగారు మాష్టారు.

"సమాజంలో మనిషిని తికమక పెట్టేది నీతి కోర్టులో మనిషిని తికమక పెట్టేది న్యాయం" చెప్పాడు ప్రసాద్.

-బి. ఎ. రాజు (ఆముదాలవలస)

ఈ ఆలోచన ఆలస్యంగా వచ్చింది. అప్పటికే నీకు నేను ఎంతగా లొంగిపోయానో అర్థమయింది. అందుకే పారిపోతున్నాను. ప్రేమ నా కొద్దు. నాకా అర్హతలేదు. అందుకే నా మనసులోంచి దాన్ని తన్ని తరిమేశాను. నన్ను నన్నుగానే బతకనియ్యి. ఎక్కడికి పోయానో ఏవయిపోయానో నీకనవసరం. చచ్చిపోయేంత పిరికిదాన్ని కాదు.

నీ

మధుర

యూ..డర్టీ....బిచ్

ఐ...ల..వ్....యు....సో....మచ్

దిగంతాలు దద్దరిల్లిపోయే వంశీ ఆర్తనాదానికి ఆ చీకట్లో, ఆ నిశ్శబ్దంలో ప్రకృతే జలదరించి పోయింది.

* * *

టక్...

టక్...

టక్...

గుడ్ మార్నింగ్ సర్

నమస్కారం....నమస్తే

టక్....టక్....టక్

స్ప్రింగ్ డోర్ తెరుచుకుంది. నలభయి అయిదేళ్ళ వంశీ కుషన్ కుర్చీలో కూచుని కళ్ళద్దాలు సవరించుకొన్నాడు.

ఇప్పటికీ బ్రహ్మచారే....నలుగురూ నమస్కారం పెట్టే హోదా....అవసరాలే కాదు ఆడంబరాలూ దర్జాగా తీర్చే డబ్బుతో పాటు సృష్టికే పాఠంచెప్పగల మేధావి...జీవితంలో ప్రతి విషయాన్ని ఆకళింపు చేసుకున్న అనుభవజ్ఞుడు.

అయినా... మధుర రాసిన ఆ వుత్తరాన్ని మాత్రం ఇప్పటికీ అర్థం చేసుకోలేకపోయాడు.

'అలా ఎందుకు వెళ్ళి పోయిందో' అప్పుడప్పుడు తనలో తను అనుకుంటుంటాడు. అసలు తనే మధురను అర్థం చేసుకోలేకపోయాడేమో.

అందుకే ఆ వుత్తరాన్ని ఫ్రేం కట్టించి తన బెడ్ రూంలో పెట్టించుకున్నాడు. ఎప్పటికయినా అర్థం అవుతుందనే ఆశతో. *